పశ్చిమ కోసికాలువ పొడిగింపు నిర్మాణానికి భూస్వాములు అడ్డుపడుతున్నట్లు నేపాల్ అంగీకరించింది అయితే భారతదేశానికి తగినంత నష్టపరిహారం ఇవ్వలేదు గనుక తమకు కొనసాగింపులో అసంతృప్తి ప్రకటనదని నేపాల్ ఆరోపించింది.

కాసీ పొడిగింపు పాలకవ్యవస్థకు నేపాల్ ప్రభుత్వం బిరాట్ మీద ప్రాంతంలో 400 బిఘాల భూమి ఇచ్చింది ఈ భూమికి ఇచ్చిన నష్టపరిహారం భారతభూభాగంలోని ప్రాంతానికి ఇచ్చిన దానికంటే తక్కువనీ అందువల్ల రైతులు ఆ భూమిలో కాలువ తవ్వడానికి అడ్డుపెడుతున్నారనీ నేపాల్ పత్రికలు పేర్కొన్నాయి.

నగరంలో రెండు కోట్ల వ్యయంతో కలేజా నిర్మాణం

హైదరాబాద్, సెప్టెంబర్ 18 (ఎ. ఎస్. ఎస్)

హైదరాబాద్‌లో రెండుకోట్ల రూపాయల వ్యయంతో అన్ని ఆధునిక సదుపాయాలతో కూడిన కలేజా నిర్మాణం పని చురుకుగా సాగుతున్నది. కేంద్ర రాష్ట్ర పరిశ్రమల తోడ్పాటుతో మున్సిపాలిటీవారు దీన్ని నిర్మిస్తున్నారు.

కలేజా నిర్మాణ వ్యవహారాల కార్పొరేషన్ సమీక్షించేందుకు రాష్ట్రప్రభుత్వ కేంద్ర దీనికి రెండుకోట్ల రూపాయలు సమకూరుస్తారు.

జిల్లాలలో కలేజాలను మున్సిపాలిటీలు నిర్వహిస్తాయి. జిల్లా కేంద్రాలలోని కలేజాలలో పశువుల డాక్టర్లు కాంపౌండర్లను నియమించాలన్న ప్రతిపాదనలు ఉన్నాయి.

టాంజానియా వాణిజ్య ప్రతినిధి వర్గానికి నగరంలో విడ్కోలు

హైదరాబాద్, సెప్టెంబరు 18 (పి టి ఐ)

టాంజానియా నుండి మనదేశంలో పర్యటించడానికి వచ్చిన ప్రతినిధివర్గం ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు రోజులు పర్యటించి నిన్న బెంగళూరుకు వెళ్లారు.

టాంజానియా వాణిజ్యపరిశ్రమలమంత్రి బిందకయా ఈ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించారు.

రాష్ట్ర పరిశ్రమలమంత్రి శ్రీ బనిరెడ్డి ఈ ప్రతినిధివర్గానికి నిన్న విడ్కోలు ఇచ్చారు.

టాంజానియా ప్రతినిధివర్గం రాష్ట్రంలోని పెక్కు పరిశ్రమలను సందర్శించారు.

నాటకమే రమ్యమనడం అప్రమాణికమని పువ్వాడ అభిభాషణ

హైదరాబాద్, సెప్టెంబర్ 18

జీవిత బీమా సంస్థ డివిజనల్ ఆఫీసులో గత 18వ తేదీన జీవిత బీమా ఉద్యోగుల తెలుగు సాహితీ సమితి ఆధ్వర్యమున జరిగిన సాహిత్య సమావేశములో శ్రీ పువ్వాడ శేషగిరిరావు ప్రసంగించారు. 'రాష్ట్రేషు నాటకం రమ్యం' అనే లాటిను కల్పితమని హామాలిక మెనది కాదని సోదాహరణంగా చెప్పారు. వాఙ్మయతత్వజ్ఞాంధ్ర ప్రతిపాదనంగా ఉద్ధ కావ్య పానుభూతుల్ని అందించిన తిక్కన్న భారతంలో అనుగడుగుదా తని పేర్కొంటని, రంగస్థల పరిమితి వల్ల నాటక ప్రదర్శనలకు పొద్దుకొని లావణ్య సంపర్క రణ దీర్ఘమనోహర దృశ్యములు హృదయం పొదిగ్గుము మిదలగునని అవ్యములలో దృశ్యోపరంములగునని చెప్పుతూ ఇతర వ్యక్తియల పరిచే నాటకము కూడా మనోరంజకమేకాని అది మాత్రమే రమ్యము అనుట పొరబాటని అన్నారు. నాటకాలు పాఠ్యపుస్తకాలపై వేటి పరిశోధనావతి జీవితాల చిత్రణము కొనసాగాలన్నారు.

సభకు అధ్యక్షత వహించిన శ్రీ బి బి రావు నేటి పద్య విధానం పరిక్షతిం కాకూ అన్నారు.

శ్రీ పి. వి. చలం వక్తను పరిచయం చేసారు శ్రీ వి హెచ్ రావు వందన సమర్పణ చేసారు.

సోమవంశ క్షత్రియ సమాజ్ ఎన్నికలు

సికింద్రాబాద్, సెప్టెంబర్ 18

సోమవంశ సమాజ్ పాలకుల క్షత్రియ సమాజ్ సర్వసభ్య సమావేశము ఇక్కడ శ్రీ రతన్‌లాల్ వాధ్వా అధ్యక్షతన జరిగింది. సర్వశ్రీ అనుపూర్ శర్మ, రత్నలాల్ పింటూసా, వసంతరావు దేశాంకర్ పాల్గొంటిన అనంతరం ఎన్నికలు జరిగినవి.

అధ్యక్షులు శ్రీ రతన్‌లాల్ వాధ్వా, ఉపాధ్యక్షులు శ్రీ సోహన్ శ్రీవాస్తవ, కార్యదర్శి శ్రీ సురేంద్ర, శ్రీ లోకేష్ ఉపాధ్యక్షులు శ్రీ అనుపూర్ శర్మ, శ్రీ వసంతరావు.

30 వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో చమురుకై అన్వేషణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18

భూగర్భశాస్త్ర వ్యవహారాల గత సంవత్సరంలో దేశంలో వివిధ ప్రాంతాలలో సుమారు 30,000 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంకల ప్రాంతంలో పరిశీలన జరిపి శాస్త్రీయమైన పద్ధతిలో చమురు పలాలు జాబితాలు రూపొందించింది.

వివిధ ప్రాంతాలలో మొత్తం 86,000 మీటర్లలోతున తవ్వకం పనులుజరిగాయి గనుల అన్వేషణకై తవ్వకార్యక్రమం నిర్వహించారు.

ఈ పరిశీలన సంతృప్తికరంగా అయా ప్రాంతాలలో ఖనిజం ఏమేరకు లభించగలదో మదింపుకూడా జరిగింది అనేకచోట్ల ఖనిజ సంపదను కనుగొన్నారు.

దొరుకని ప్రాంతాలకు సంబంధించిన భూగర్భ శాస్త్ర పరిశీలన 1969 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంకల ప్రాంతంలో పూర్తి అయింది. ఇందుకు సంబంధించిన లోతైన పటాలు రాయించారు 16 బొగ్గు గనులలో ఎక్కువ లోతుకు తవ్వకం జరిగిన పరిశీలనగా బొగ్గుగనులు కనుగొన్నారు.

భద్రాచలంలో జూద వ్యభిచార గృహాల తొలగింపు

భద్రాచలం, సెప్టెంబర్ 18 (పి టి ఐ)

భద్రాచలం పట్టణంలో దిమ్మాటి పోలీసు సూపరింటెండెంట్ నాయకత్వాన పోలీసు సిబ్బంది తరచుదాడులు నిర్వహించిన ఫలితంగా వేశ్యగృహాలు, జూద గృహాలు దాదాపు అదృశ్యమయినాయి.

వ్యభిచారం, జూదం అనే రెండు దురలవాట్లను పుట్టుకతోనే ఈ పట్టణం నుండి పూర్తిగా తొలగించడానికి గట్టి చర్యలు తీసుకుంటామని డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ రామచంద్రారెడ్డి పత్రికా విలేకరులకు చెప్పారు.

శాసనసభ్యుడు అయ్యప్పకు రోడ్డురవాణాసంస్థ సభ్యత్వం

హైదరాబాద్, సెప్టెంబర్ 18 (హి. స)

మహబూబ్‌నగర్ జిల్లా పనపర్తి శాసనసభ్యుడు శ్రీ అయ్యప్పను రోడ్డు రవాణా సంస్థలో 10వ సభ్యునిగా రాష్ట్ర గవర్నర్ శ్రీ ఖందూభాయిదేశాయి నియమించారు.

లోగడ సభ్యులుగా ఉన్న శ్రీ జి యస్ రెడ్డి పదవీకాలం ముగిసినందున ఈ నూతన నియామకం జరిగింది.

శ్రీ అయ్యప్ప పదవీకాలం నిన్నటి నుండి ప్రారంభమయింది.

తారాపూర్ అణువిద్యుత్ కేంద్రానికి అమెరికా యురేనియం సరఫరా

న్యూయార్క్, సెప్టెంబరు 18 (పి టి ఐ)

అక్టోబర్ నెలలో నిర్ణీత కార్యక్రమం ప్రకారం తారాపూర్ అణువిద్యుత్ కర్మాగారానికై యురేనియమ్ ఇంధనాన్ని అమెరికా భారతదేశానికి పంపగలదని అమెరికా విదేశాంగశాఖ అధికారులు ప్రకటించారు.

అమెరికా అణుశక్తి కమిషన్ దీనిని ధ్రువీకరించినది.

రాజస్థాన్‌లో మేనెల 19వతేదీన అణుబాంబు పరీక్ష తరువాత భారతదేశానికి యురేనియమ్ సరఫరాలు నిలవగలవనే విదేశాంగశాఖ అధికార ప్రతినిధి వివరించారు.

భారత అణుశక్తి కమిషన్ ఛైర్మన్ డాక్టర్ సేథ్నా అమెరికా అణుశక్తి కమిషన్ చైర్మన్‌తో జరిపిన చర్చల్లో ఇదివరకు సమావేశమై తారాపూర్ అణువిద్యుత్ కేంద్రాన్ని గూర్చి చర్చించారని "చర్చలు విజయవంతమైనాయి" అని విదేశాంగశాఖ ప్రతినిధి చెప్పారు. అమెరికా సరఫరా చేసున్న అణుశక్తి ఇంధనం వినియోగంపై ఇరువైపులా అధికారులమధ్య ఒక అవగాహన కుదిరినదని కూడా అయన చెప్పారు.

అంతర్జాతీయ కార్మిక వ్యవస్థ సలహాసంఘం సమావేశం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18

వేతనాలు పొందే ఉద్యోగులు, వృత్తి పనివారల సమస్యలపై అంతర్జాతీయ కార్మిక వ్యవస్థ సలహా సంఘం ఏడవ సమావేశం జెనీవాలో సెప్టెంబరు 17వతేదీ వరకు జరుగుతున్నది. ఈ సమావేశాలలో పాల్గొనే భారత ప్రతినిధివర్గంలో ప్రభుత్వ ఉద్యోగుల కార్మికుల ప్రతినిధులున్నారు.

భివాండి నగర్‌లో నేటినుండి గణపతి ఉత్సవాలు

సికిందరాబాద్, సెప్టెంబర్ 18

స్థానిక భివాండి నగర్‌లో యువజన సంఘం ఆధ్వర్యంలో రేపటినుండి ఈ నెల 23 వరకు గణపతి ఉత్సవాలు జరుగనున్నవి.

ఇందు ఆటలు, పాటలు 7 గంటలకు ప్రవచనము ఉపన్యాసము తుగిగింపు జరుగుతుంది.

తిరుపతి బ్రహ్మోత్సవాల సందర్భంగా దక్షిణ రైల్వే ఏర్పాట్లు

మద్రాసు, సెప్టెంబర్ 18 (పిటిఐ)

తిరుపతిలో రేపటినుండి జరిగే మలయప్పస్వామి బ్రహ్మోత్సవాలసందర్భంగా తిరుపతి సందర్శించే యాత్రికుల సౌకర్యార్థం దక్షిణరైల్వేవారు తిరుపతి-తిరునల్వేలి మధ్యనుండి కొన్ని ప్రత్యేకమైన సౌకర్యాలు కల్పించారు. కొత్త ఏర్పాటు ప్రకారం రైలు-రోడ్డు మార్గాలతో రామనాథపురం జిల్లాకు కొనుగోలుకు అదనపు సౌకర్యం కల్పించారని ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

మారిషస్ ప్రధానికి ఇందిరాగాంధీ శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18

మారిషస్ దీవుల ప్రధానమంత్రి డాక్టర్ సర్ అనరుద్ధ్ జగన్నాథ్ శివసాగర్ రామ్‌గులామ్ జన్మదినోత్సవం సందర్భంగా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఈ క్రింది సందేశం పంపారు:

"మీ 74వ జన్మదినోత్సవం సందర్భంగా మీకు మీ కుటుంబానికి మీ ప్రజలకు నా అభినందనలు. భారత ప్రజలు తరపున నా వ్యక్తిగతంగా నా శుభాకాంక్షలు. మీకు ఆయురారోగ్య సౌఖ్య సంపదలు కలగాలని మీ ప్రజలు మరిన్ని సంవత్సరాలు మీ నాయకత్వంలో సుఖశాంతులతో జీవించాలని నా హృదయపూర్వక ఆకాంక్ష

దారిద్ర్యబాధ వల్ల ఆత్మహత్య

రాయపూర్, సెప్టెంబర్ 18 (పి టి ఐ)

రాయపూర్‌లో దారిద్ర్యబాధ భరించలేక అనారోగ్యపీడితుడైన రాయపూర్ ప్రాంతంలోని ఒక గ్రామస్థుడు ఆత్మహత్య చేసుకొన్నాడని అనధికార వర్గాలు తెలిపాయి. ఆ కారణం పోషించలేక, ఆరోగ్యబాధ భరించలేక ఆత్మహత్య జరిగినట్లుగా ప్రత్యక్షసాక్షులు చెప్పారు.

కావలెను

ఒక అనుభవగల హోటల్ కిచెన్ కంట్రాక్టర్ సంవత్సరాల అనుభవంగల హోటల్ ఫోర్ మెన్ కావలెను పోస్ట్ బాక్స్ నెం 1550 సికింద్రాబాదుకు దరఖాస్తు చేయండి

శ్రీ పురుషులకు శుభసూచన పెంచిన మీసం మరియు లేక పెంచని మీసం సంబంధించిన సరియైన సలహానైన లేక అందుబాటులో గమనించండి

శ్రీ డా॥ దేశ్‌ముఖ్
ఎల్.ఎం.ఎస్.సి. సంప్రదించండి పూర్తి యోగ్యత సంపద కొందండి. వివరములకు ఎలక్ట్రిక్ మిషనులలో లిఖిత రాయబడును సమయం: ఉదయం 9-00 నుండి 1-00 వరకు సాయంత్రం 4-00నుండి 6-30 గంటలవరకు

రూప్ క్లినిక్
దిల్‌షాద్‌టాకీస్ పక్కన, మొదటిఅంతస్తు సుల్తాన్‌బజార్‌రోడ్, హైదరాబాద్-అం. ప్ర
గమనిక: ఆదివారంతప్ప తక్కిన తెరవబడియుండును

ఆంధ్రప్రదేశ్ డైరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (పి) లిమిటెడ్
హైదరాబాద్ డైరీ
సంతోష్‌నగర్

టెండరు ప్రకటన

నెం. 1483/సిడిసి 1/74

31-3-1975వ తేదీ వరకు హైదరాబాద్ డైరీ, హైదరాబాద్‌నుండి పోర్ట్ బ్లెయిర్ మిల్క్, మరియు కర్నూల్ మిల్క్‌ను తీసుకుని పంపుటకు 30-9-1974వ తేదీలోగా ఈ కార్యాలయమునకు చేరునట్లుగా సీలు వేయబడిన టెండరు అహ్వానింపబడుచున్నవి

టెండరు షెడ్యూళ్ళను ఈ కార్యాలయమునుండి రు 10-00/- చెల్లించి 20-9-74వ తేదీ లోపల పొందవచ్చును

టెండర్లు 30-9-1974వ తేదీ మధ్యాహ్నం 2.00 గంటలవరకు స్వీకరింపబడును మరియు అదేరోజున మధ్యాహ్నం 3.00 గంటలకు తెరువబడును

జనరల్ మేనేజర్
హైదరాబాద్ డైరీ
హైదరాబాద్-500040

ప్రకటన

వాల్లయిట్లు వారిదూరు తిరుగమ్మ తీర్థ పేరు పాదటూరు నివసించు మరియు పాదటూరు సీక్కెబాయి భర్త పేరు మాదయ్య తండ్రి లింగయ్య నివాసం ఇంటి నెం. 4-19, మండల్ మ్యాప్ హైదరాబాద్ ఇతనికి మొదటి మరియు మామ ఫ్రాన్క్లిన్ అలియ మంజేత్ లోగల ఒక సింగిల్ మరియు డబుల్ బెడ్ ఇంటి నెం. 22.4.505 ని కొనుటకు ఆ ఇంటి యజమాని లతిఫున్నిసాబేగం తన్ని సరు శ్రీ కాదర్ మొహిద్దీన్‌తో ఒప్పందం జరుగ్గా కొని అందుకుగాను అమాలు దాదాపు పైకం కూడా తెలిపినారు ఈ అమ్మకం జరగదేలేని ఎవ్వరికి నా రయితులు లేదా ఆక్షేపణలున్నట్లయితే అట్టివారు సంబంధిత సాక్ష్యములతో ఇప్పటి నుండి 7 రోజులలోగా ఇంటి నెం. 4-19 కొనుగోలుదారు గృహము మండల్ మ్యాప్ హైదరాబాద్ వద్ద సంప్రదించవలెను లేనిచో అమ్మకం జరిగిపోవలెను పూర్తి చేయబడును మరియు తదుపరి ఎట్టి రయితులు లేదా ఆక్షేపణలు పరిశీలింపబడవు.

ఎస్. ఎస్. నూరుల్‌హక్
బి. ఎ. ఎల్. ఎల్. బి. అడ్వొకేట్
(Khan & Sons)

షాపింగ్‌కు నాతో కూడా కార్నివాల్‌కు రండి అక్కడ పేరొందిన మిల్లులు నేరుగా మీకు పండుగుల కోసం డిస్కౌంటు ఇస్తారు

25% తగ్గింపు

		మార్కెట్ రేటు	కార్నివాల్ రేటు
టోలీటోలీ 644 చీరలు	లక్కొక్కటి	80/—	65/—
ప్యారగాన్ ప్రింటెడ్ ఆర్గంజా చీరలు	"	88/—	65/—
ప్రింటెడ్ టెరీవాయిల్ చీరలు	"	50/—	29/75
2X2 బ్లౌజ్ పీసులు	"	11/25	7/95
టెరికాట్ ప్యాంటు పీసులు	"	55/—	40/—
ఓ.సి.ఎమ్. టెరివూల్ సూటింగులు మీటరు		98/—	68/75
80X20 ప్యాన్సీ టెరికాట్ షర్టింగులు		30/—	19/50
జీయాజ్ ప్రింటెడ్ కాటన్		6/50	5/50

టెక్స్‌టైల్ కార్నివాల్

1 విజై సేల్స్ ఎంపోరియం క్లాక్‌టవర్ ఎదుట సుల్తాన్‌బజార్ హైదరాబాద్

2 ఫ్యాషన్స్ షోరూము లేడీ హైదరీ కళ్ ఎదుట బషీర్‌బాగ్ హైదరాబాద్

sd-ventures

పార్టీసి క్లిక్ చేసెడిదే ఓల్డ్ టేవర్న్

ఓ సాయింత్రం, బాగా విసుగు చెందినప్పుడు, మీ స్నేహితులపై ఓల్డ్ టేవర్న్ మహిమను చూపండి. కమ్మటి, మృదువైన దాన్ని పోసిన గ్లాసులనందించండి. భళా భళా సంభాషణ ఆరంభం అవుతుంది. కేరింతలు హాస్యం ఒక్కసారిగా మీరు కొప్పు ఆనందానుభూతిలో తేలిపోతారు.

ఓల్డ్ టేవర్న్
గొప్ప సరదాయైన-కలియుకలకై

SHAW WALLACE

OBM-3787A/1 TBD

సంప్రదించండి 150 సంవత్సరాలు

డాక్టర్ మాలిక్ ఆర్. ఎమ్. పి.

బలము, శక్తి, అన్నివిధములైన బలహీనతలకు నమ్మకంగాను ప్రత్యేకంగాను వయం భేషజగల నిపుణులు విద్య వృత్తి 150 సంవత్సరాల నుండి వీరి వంశపారంపర్యమని మరువకండి.

సంప్రదించవేళలు ఉదయం 9.00 నుండి 1.00 గంటలు సాయంత్రం 5.00 నుండి 8.00 గంటలు

మోడరన్ డిస్పెన్సరీ ఫోన్: 61401

మొదటి అంతస్తు వెంకట్ దీక్షితుడిస్ పక్కన, నారాయణగూడ, హైదరాబాద్-29

HYDERABAD

టెండరు ప్రకటన నెం. హెచ్ పిఇపి/డిసిఒఎస్/8/5360/74

తేది 4-9-1974

స్క్రాప్ వుడ్ అమ్మకం

దిగువ మెటీరియల్‌ను కొనుగోలు చేయుటకు ఈ రంగంలో ప్రముఖతగల వారినుండి సీలువేయబడిన టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి. టెండరు పైన టెండరు నెంబరు మరియు గడువు తేదీని పేర్కొనాలి

వరుస నెం.	మెటీరియల్ వివరము	పరిమాణం	యూనిట్
1.	స్క్రాప్‌వుడ్	300 టన్నులు	టన్నులు

ప్రత్యేక నిబంధనలు:-

1. మెటీరియల్ 'ఎక్కడనున్నది అక్కడే' అనే పద్ధతిపై అమ్మకానికి ఆఫరు చేయబడును
2. ఎక్స్-వర్క్స్ పద్ధతే వెలివరి షరతు ఉంది.
3. యూనిట్‌కు మాత్రమే రేటును పేర్కొనాలి మరియు ఏ ఇతర విధంగానైనా పేర్కొన్నట్టి రేట్లు అంగీకరింపబడవు
4. నోటీసులో పేర్కొన్న క్వాంటిటీ మాత్రమే పేర్కొనబడినది మరియు అర్హతమైన క్వాంటిటీని డిమాండ్ చేసే హక్కు టెండరుదారుకు లేదు
5. ఆఫరు చేయబడే రేటు టెండరు వెరిడే తేదీనుండి 90రోజులు మాత్రమే రేటును
6. గెలుపొందిన టెండరుదారు మెటీరియల్‌ను రైలు ద్వారా రోడ్డుమార్గాలను కొంటె ఫ్యాక్టరీ ప్రాంగణంలో బాగస్సు ఎంబాంకుమెంటు లోకో బాయిలర్ బాగ్‌ను కంపెనీవే నిర్ణయించబడిన రేట్ల ప్రకారం పార్టీ భరించాల్సి వుంటుంది
7. టెండరు విలువలో 2 1/2% మరియు దరావతు పైకంగా తప్పనిసరిగా చెల్లించాలి దరావతు పైకం వెంట లేకుండా కొటేషన్లు పూర్తిగా నిరాకరించబడును తెరిచిన దరావతు పైకం వివరాలను పైన పేర్కొనాలి దరావతు పైకాన్ని ఎకౌంట్స్ ఆఫీసర్, బి హెచ్ ఇ ఎల్ పేరిట జారీ చేయబడిన డ్రాఫ్టు రూపంలో మాత్రమే పంపగలరు లేదా బ్యాంకు గారంటీ రూపంగాని జేబా రోజ్‌ఖాతాగాని చెల్లించాలి క్యాషియర్‌నుండి పొందిన రొక్కం రసీదును టెండరుతో జతపర్చాలి
8. పేర్కొన్నట్టి రేటుకు అదనంగా అమ్మకపు పన్నుకు కూడాను 4% సమాలు చేయబడును
9. గెలుపొందిన టెండరుదారు ఇన్వాయిస్‌తో బాటుగా పూర్తి పైకాన్ని చెల్లించిన తదుపరి మాత్రమే మెటీరియల్‌ను తీసుకొని వెళ్ళాలి
10. సరిగ్గ పేరు పాలిసీ లేనందున టెండరుదారు తమకొచ్చేటట్టు తమస్వంతపు అభిప్రాయం మీదనే పంపవలెను టెండరు అభిప్రాయం ఇవ్వడం చేయుటకు గాను కొటేషన్లను 10-30ల పోస్టల్ ఆర్డరును పంపాలి బాటు ఇవ్వని టెండరు తిరస్కరింపబడును. పోస్టలు ఆర్డరును ఎకౌంట్స్ ఆఫీసర్ బి హెచ్ ఇ ఎల్ పేరిట హైదరాబాదు-500032 రిసీప్టుతో తెప్పించుకోవలెను
11. టెండరు స్వీకరించుటకు ఆఖరు తేది 23-9-1974వ తేది మధ్యాహ్నం 2.00 గంటలు టెండర్లు అదే రోజున మధ్యాహ్నం 3-00 గంటలకు డిప్యూటీ కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్ వారి ఆఫీసు హాలులో తెరువబడును
12. లేటుగా వచ్చినవి మరియు అంగీకరించలేనివి పేర్కొనాలి
13. ఎవరి కారణం చూపకుండా ఏ టెండరు లేదా అన్ని టెండర్లను తిరస్కరించుటకు మా సర్వ్ డిప్యూటీ కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్‌కు గలదు

డిప్యూటీ కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్

Bharat Heavy Electricals Limited
(A Government of India Undertaking)
HYDERABAD-500 032

పుణ్యస్నానాలకు వెళ్లి పదిహేడుగురి మృతి

అహ్మదాబాద్, సెప్టెంబర్ 18 (పి.టి.ఐ.)

గుజరాత్‌లో మూడు చోట్ల పురుషోత్తమ అమావాస్య సందర్భంగా పుణ్య స్నానాలకు వెళ్లిన వారిలో 17 మంది మరణించారు. నిన్న సాయంత్రం వరకు నిన్నింటిగురి మృతదేహాలు లభ్యమయ్యాయి.

ఎయిర్ మెన్ ల రిక్రూట్ మెంట్

ఎలక్ట్రికల్ మరియు రాడార్ మెకానిక్ (గ్రూప్ I), ఇతర టెక్నికల్ ట్రేడులు (గ్రూప్ II) మరియు నాన్-టెక్నికల్ ట్రేడులలో (గ్రూప్ III నుండి V) ఎయిర్‌మెన్‌ల రిక్రూట్‌మెంట్ 28.9.1974వ తేదీ ఉదయం 8.00 గంటలకు వెంకటేశ్వర యూనివర్సిటీ, ఆర్ట్స్ బ్లాక్, సైకాలజీ డిపార్ట్‌మెంట్ తిరుపతి (ఆం.ప్ర.) లో జరుగును.

అర్హత: అభ్యర్థులు ఆంధ్రప్రదేశ్‌కు చెంది ఉండవలెను.

వయస్సు:— (i) గ్రూప్ I:— 15.8.52 మరియు 15.8.58 మధ్య జన్మించిన అభ్యర్థులు (ii) గ్రూప్ II నుండి V వరకు 15.8.55 మరియు 15.8.58 మధ్య జన్మించిన అభ్యర్థులు.

విద్యాయోగ్యతలు: ఎలక్ట్రికలయిన గ్రూప్ (i)—రాష్ట్ర పాలిటెక్నిక్‌నుండి కనీసం II వ తరగతితో డిప్లొమా లేదా కేంద్ర ప్రభుత్వం దిగువ సబార్డినేటు సర్వీసులలో రిక్రూట్‌మెంట్‌కై భారత ప్రభుత్వముచే గుర్తింపబడిన ఐటిఐ నుండి II వతరగతి నేవల్ అప్రెంటిస్‌షిప్ కోర్సు సర్టిఫికెట్, డిప్లొమా సర్టిఫికెట్ ఎత్ఇఇ మాత్రమే ఉండవలెను. ii రాడార్ మెకానిక్స్ గ్రూప్ II — ఎలక్ట్రానిక్స్ ఒక సబ్జక్టుగా టెలికమ్యూనికేషన్/రేడియో/ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా లేదా టెలికమ్యూనికేషన్ ఇంజనీర్స్ ఇండియా గ్రాడ్యుయేట్‌షిప్ ఇంటర్మీడియెట్ పరీక్ష (iii) ఇతర టెక్నికల్ మరియు నాన్ టెక్నికల్ ట్రేడులు:- మెట్రిక్ లేదా సమానమైనది. టెక్నికల్ ట్రేడులకు సిజిక్స్, కెమిస్ట్రీ మరియు లెక్కలు ముఖ్య సబ్జక్టులుగా నున్నవి. ఇంగ్లీషులో మంచి జ్ఞానము, వ్రాయుట మరియు మాట్లాడుట అన్ని ట్రేడులకు ముఖ్యములై యున్నవి.

కనీస శరీరదార్ఢ్యత:- I ఎత్తు:- ఎం.టి.డి ట్రేడు:- 165.10 సెం.మీ; ఐ.ఎ.ఎఫ్/పి 175 సెం.మీ; టి.టి.ఐ 167.64 సెం.మీ మరియు ఇతర ట్రేడులకు 152.40 సెం.మీ II బరువు:- 47.67 కి.గ్రా III ఛాతి 76.20 సెం.మీ శ్వాసపీల్చి వదుల 81.28 సెం.మీ దృష్టి, వినుట, మరియు సామాన్య ఆరోగ్యం మామూలు స్థాయిలో వుండాలి. వెవులు గుబిలిలేకుండా సరియైన రంగా వుండాలి.

జీతం మరియు అలవెన్సులు:— గ్రూప్ I — శిక్షణ కాలంలో నెలకు మొత్తం ఎమోల్యుమెంట్లు రు. 208/-లు మరియు శిక్షణ తదుపరి నెలకు బేసిక్ పే మరియు అలవెన్సులు సుమారు రు 280/- నుండి అర్హత మేజా మాస్టర్ వారెంట్ ఆఫీసర్ క్యాడర్ వరకు ప్రమోషన్‌తో రు 518/-లు వుంటుంది. గ్రూప్ II నుండి V వరకు:— శిక్షణకాలంలో నెలకు మొత్తం ఎమోలుమెంట్లు రు 150/- మరియు రు 158/-ల మధ్య శిక్షణ తదుపరి నెలకు రు 175/- మరియు రు 215/-లమధ్య మరియు మాస్టర్ వారెంట్ ఆఫీసర్ క్యాడర్ వరకు ప్రమోషన్‌తో రు 416/- మరియు రు 488/-లకు పెరుగుతుంది (అలాట్ చేయబడిన ట్రేడు మరియు గ్రూపునాధారంగా). ఇంతేగాక ఉచిత ఆహారమునవసతి. ప్రారంభంలో దుస్తులు మరియు మెడికల్ అటలు వగైరా కొనుక్కొలు ఏర్పాటుచేయబడినవి.

కావలసిన సర్టిఫికేట్లు:- (ఎ) ఒరిజినల్ విద్యాలోరు (మెట్రిక్ ఎస్ ఎస్ సి / హెచ్ ఎస్ సి / ఎస్ఎస్ఎల్సి) సర్టిఫికెట్ మరియు మార్కుల షీటు / మార్కులమెమొరాండం (పొవిజనల్ సర్టిఫికేట్లు మరియు టాన్స్‌ఫర్ సర్టిఫికేటు అంగీకరింపబడవు (బి) ఐటిఐ అభ్యర్థులకు ఒరిజినల్ డిప్లొమా సర్టిఫికేట్ /నేవెల్ అప్రెంటిస్ సర్టిఫికేట్ లేదా నిడిష్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రేడియో ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్‌షిప్ ఇంటర్మీడియెట్ పరీక్షలో ఉత్తీర్ణత. సర్టిఫికేట్ లేదా టెలికమ్యూనికేషన్ ఇంజనీర్స్ ఇండియా గ్రాడ్యుయేట్‌షిప్ ఇంటర్మీడియెట్ పరీక్షలో ఉత్తీర్ణులవటం సర్టిఫికేట్ (సి) గత రెండు మాసాలలో గజిటెడ్ ఆఫీసర్/హెడ్ మాస్టర్/ప్రిన్సిపాల్ సంతకంతో ఇవ్వబడిన నడవడిక సర్టిఫికేట్ (డి) అంధ్రప్రదేశ్ కాక ఇతర రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు తమ రాష్ట్రం దండులు ఆంధ్రప్రదేశ్‌లో నేరం / జాతీయ ప్రభుత్వ యాజమాన్యాలు/కార్యాలయాలలో పనిచేస్తున్నట్లయితే అమరికకు ఎంప్లాయర్ నుండి సర్టిఫికేట్ చూపించాలి

గమనిక:- ఒకసారి తిరస్కరింపబడిన అభ్యర్థులు గత పరీక్ష నుండి మూడువేలం తదుపరి తిరిగి హాజరు కావచ్చును

రిక్రూటింగ్ ప్రదేశంలో 8 నుండి 8 రోజుల వరకు జరిగే వివిధ పరీక్షలలో అభ్యర్థి పతితనులయ్యి ఎన్నిక జరుగును అభ్యర్థులు తమ పింట పెన్ను మరియు రైటింగ్ పాడు మరియు స్నాక్ తీసుకొన్న ఖాలీ/బిఫిన్ తప్పకోవాలి వారు తమ లాడ్జింగ్ / బోర్డింగ్ /కన్వీయన్స్ ఏర్పాటు చేసుకోవాలి మొదట రోజున ఎన్నుకొనబడిన అభ్యర్థులు మాత్రమే తదుపరి రోజులలో పరీక్షింపబడుదురు

"మాతృభూమి సేవలో మంచి భవిష్యత్తుకై భారత వైమానిక దళంలో చేరండి"

రిజిస్ట్రేషన్ 482(191)74

లక్షపదివేల టన్నుల చక్కెర ఇవ్వడానికి ఫ్యాక్టరీల సమ్మతి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18 (పి.టి.ఐ.)

ఎగుమతి కోసమై స్వేచ్ఛావిపణి కోటా నుండి లక్షపదివేల టన్నుల చక్కెరను ప్రభుత్వానికి ఇవ్వడానికై చక్కెర పరిశ్రమను సంసిద్ధంగా ఉన్నది.

భారత చక్కెర మిల్లుల సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీ పదీప్ నారంగ్ నేడిక్కడ ఈ విషయం చెప్పారు

ఐదు లక్షల టన్నుల చక్కెర ఎగుమతి చేయాలని ప్రభుత్వం నిరయం గైకొన్నది ఇంతవరకు నాలుగు లక్షల టన్నుల లేదీ పందదాను ఎగుమతి చేసారు. ఇక తాము అందజేసే లక్షపదివేల టన్నుల చక్కెరలో లక్ష టన్నుల పందదాను ఎగుమతిచేసి ప్రభుత్వం తన ఎగుమతి లక్ష్యాన్ని చేరగలదని ఆయన అన్నారు

అంతర్జాతీయ మార్కెట్‌లో టన్ను పందదానకు 6200 రూపాయలు లభిస్తున్నాయి. తాము అందజేసే చక్కెర విక్రయం వలన దేశానికి 30 కోట్ల రూపాయల విదేశీమారక ద్రవ్యం లభిస్తుంది దీనివలన ప్రభుత్వానికి 25 కోట్ల రూపాయల మేర లాభం కూడా వస్తుందని శ్రీ నారంగ్ వివరించారు.

నాగులుప్పలపాడు పాఠశాల కమిటీ

నాగులుప్పలపాడు, సెప్టెంబర్ 18

పశ్చిమ జిల్లా నాగులుప్పలపాడు (గ్రామంలోని మారిళ వీరస్వామి పాఠమి కోన్నత పాఠశాల పాలక మండల కార్యవర సభ్యులుగా ఈ క్రిందివారు ఎన్నికైనారు.

శ్రీయుతులు మారళ్ళ వెంకటేశ్వర్లు అధ్యక్షుడు) గిజిజపల్లిసుబ్బారావు (కార్యదర్శి) మారెళ్ల పరశురామయ్య (సంయుక్త కార్యదర్శి)

సుల్తానాబాద్ సమితి బి.డి.ఓగా మహిళ

కరీంనగర్, సెప్టెంబర్ 18

కరీంనగర్ జిల్లా సుల్తానాబాద్ పంచాయతీసమితి బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ పదవీ బాధ్యతలను కుమారి ఇందుమతి క్లెవ్ స్వీకరించినారు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుగా ఒకమహిళ పనిచేయడం కరీంనగర్ జిల్లాలో ఇదే మొదటిసారి.

ఎట్టకేలకు సమితిలో బంగ్లాదేశ్‌కు సభ్యత్వం

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబర్ 18 (పి.టి.ఐ.)

ఐక్యరాజ్యసమితిలో బంగ్లాదేశ్‌కు నిన్న సభ్యత్వం లభించింది. సర్వ ప్రతినిధిసభ 29వ తారీకు సమావేశాలు నిన్న ప్రారంభమైనవి ఈ సందర్భంలోనే గినీ-బిసావ్, గినెయాలకు కూడా సభ్యత్వం లభించింది

30 సంవత్సరాల క్రితం 52 దేశాలతో ప్రారంభమైన సమితిలో సభ్యదేశాలసంఖ్య 138 కి పెరిగింది

కొత్తగా సభ్యత్వం పొందిన దేశాలను అభినందిస్తూ ఐక్యరాజ్యసమితి అధ్యక్షుడు పసంగి తారు భారతదేశంతో సహా 20 దేశాల ప్రతినిధులు ప్రసంగించారు భారత విదేశాంగమంత్రి శ్రీస్వరణ్ సింగ్ పసంగిస్తూ తనివిని ఎరుగని ఆకలి సమస్యల నెదుర్కొని నిలబడి పోరాడుతూ బంగ్లాదేశ్ ప్రజలకు నాయకత్వం వహించిన షేక్ ముజీబుర్ రహమాన్‌ను అభినందించారు

"ఐక్యరాజ్య సమితిలో సభ్యత్వంబంగ్లాదేశ్ ప్రజలకు ఎంతో గర్వకారణం వారి సన్నిహిత మిత్రులుగా వారిని మేము అభినందిస్తున్నాము ఈ తీయని మోదనలో అనువుచర్చించినవారికి మా జోహార్లు" అని ఆయన అన్నారు

ఐక్యరాజ్యసమితి నిబంధనావళికి, అభినవ విధానం, శాంతియుత సహజీవనానికి తమ దేశం కట్టుబడి ఉంటుందని బంగ్లాదేశ్ విదేశాంగమంత్రి డాక్టర్ కమాల్ హుస్సేన్ పునరుద్ఘాటించారు.

చైనా పాకిస్తాన్‌లు మాత్రం అభినందనలు తెలిపిన దేశాలలో లేవు

ఇరాన్, అల్జీరియా, నేపాల్, ఆఫ్ఘనిస్తాన్, యుగోస్లావియా, ఫ్రాన్స్ బిటన్, అమెరికా రష్యా సమితిలో కొత్తగా ప్రవేశించిన దేశాలను అభినందించారు

వారి తక పరిణామక్రమంలో ఈ మూడు దేశాలు సమితిలో సభ్యత్వం పొందడం ముఖ్య మైనదిగా పలువురు పర్కొన్నారు.

సర్వ ప్రతినిధి సభ నూతనాధ్యక్షుడు, ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి టోమ్ పీటర్సన్ మాటాడుతూ వివిధ అంతర్జాతీయ సమస్యలను సింహావలోకం చేశారు.

వర్తమాన దేశాల సమస్యలను ఆయన వల్లెవేసి పేర్కొన్నారు.

వలస దేశాలు విముక్తి అయిన విధానోద్యమం శోభదాయకం అని ఆయన అన్నారు

మధ్యప్రాచ్యాన్ని ఆక్రమించి రహితమండలంగా చేయాలన్న పాకిస్తాన్ ప్రతిపాదన దక్షిణాసియాను అణ్వస్త్ర రహిత మండలం చేయాలన్న పాకిస్తాన్ ప్రతిపాదన ఈసమావేశాల చర్చకు రానున్నది

కిసింజర్‌ను భద్రతా పదవినుండి తొలగించాలని సలహా

వాషింగ్టన్, సెప్టెంబర్ 18 (రాయిటర్)

హెన్రీ కిసింజర్‌ను జాతీయ భద్రత వ్యవహారాల సలహాదారు పదవినుండి తొలగించాలని ప్రెసిడెంట్ ఫోర్డ్‌కు సలహా అందినట్లు నిన్న అక్కడ పత్రికలకు సన్నిహిత వర్గాలద్వారా తెలుస్తున్నది

జాతీయ భద్రతా వ్యవహారాలమండలికి పునర్వ్యవస్థీకరించాలని కూడా ఆయనకు సలహా అందినదని, ఈ సిఫారసులకు ప్రెసిడెంట్ ఫోర్డ్ సమాదానం ఇవ్వలేదని ఈ వర్గాలద్వారా తెలుస్తున్నది

అడ్డగుట్టలో గణపతి ఉత్సవాలు

సికింద్రాబాద్, సెప్టెంబర్ 18

అడ్డగుట్టలోని పసూరి హనుమాన్ దేవాలయంలో రేపటినుండి ఈనెల 30వ తేదీ వరకు గణపతి నవరాత్రి ఉత్సవాలు జరుగుతాయి.

చివరిరోజు సాయంత్రం 6 గంటలకు వినాయకుని ఊరేగిస్తారు.

2 రోజుల గొప్ప వేలం అమ్మకము

హైదరాబాదు హైదర్‌గూడాలో పాత ఎం. ఎల్. ఏ క్వార్టర్స్ దగ్గర కమల్ మంజిల్ వద్ద 1974 సెప్టెంబరు 22 మరియు 23వ తేదీలు ఆది సోమవారాలలో ఉదయం 10.00 గంటలకు

పాత డ్రెస్సెస్, పాత టైలర్ మెషిన్ మూడులు, కిచర్స్, టాంజిస్, కుర్చీలు, అల్మారా, కెట్ మరియు టెలివిజన్సెట్స్, ఇంగిలు మరియు ఇస్త్రాయిల్ బ్రాండెడ్ లిక్కర్స్, ఇంగ్లీష్ కాకరీ, పెరియన్ మరియు ఇంగ్లీష్ బార్బిలు టొంబాయి తయారీ వర్కర్లు

మహమ్మద్ యాహ్యా
తండ్రి మోతీ మహమ్మద్ బాండ్ గవర్నమెంట్ అండ్ పబ్లిక్ ఆక్షనీర్
ఫోన్: 43765

(Khan & Sons)

పూర్తియౌవనం పొందండి

అత్యంతాధునిక ఎలక్ట్రో పరికరాలతో చికిత్స చేయబడును నరముల బలహీనత తక్కువ సంతానోత్పత్తి పక్షవాతం వంటి వ్యాధులకు డా॥రాజా ఎం ఎస్ సంప్రదించండి కొత్త జీవితాన్ని

ఆరోగ్యాన్ని పొందండి అర్హులకు కేవలం వినియోగంలో 12 గంటల సమయం రాబడు వేళలు ఉ 9.00 నుండి రాత్రి 8.00

రాజా డిస్పెన్సరీ
సీవన్‌రోడ్ కాచిగూడ పక్కన టాకీసినవద్ద
హైదరాబాద్-27 ఫోన్ 62518

స్పెషల్ ఆఫీసర్ కార్యాలయము
పబ్లిక్ రిలేషన్స్ స్పోర్ట్స్ సెక్షన్
హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్
నెం. 7/ఎస్ ఆర్/301/74
తేది: 17.9.1974

పెండరు ప్రకటన

వివరములు: ఎం.సి హైదరాబాద్ విభాగం 1974 సంవత్సరానికి ఎం.సి హైదరాబాద్ ఆట స్థలాలలోని పిల్లల ఆట వస్తువుల మరమ్మతు సంబంధించినది

ఎం.సి హైదరాబాద్ ఆటస్థలాలలోగల పిల్లల ఆటవస్తువుల మరమ్మతుకు స్పెషల్ ఆఫీసరు, ఎం.సి హైదరాబాద్ వారిచే 28.9.1974వ తేదీ మధ్యాహ్నం 3.00 గంటల వరకు ఈ కార్యాలయమునకు చేరునట్లుగా సీల్ చేయబడిన పెండర్లు కోరబడుచున్నవి అవి అదేరోజున మధ్యాహ్నం 3.00 గంటల తదుపరి పెండరు పెట్టి తెరిచే సమయంలో హాజరయ్యే పెండర్ల సమక్షంలో తెరవబడును

పెండరు వెల రు 200/-లను దరావతు పైకం రూపంలోనగా చెల్లించాలి మరియు సదరు దరావతు పైకాన్ని సేల్ ఆఫీసర్ ఆఫ్ హైదరాబాదు పట్టణగత బ్యాంకులో స్పెషల్ ఆఫీసరు పేరిట పర్మనెంట్ డిపాజిట్ ఎకౌంట్ ఆఫ్ నాన్ మున్సిపల్ వర్క్స్ ఆఫ్ మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదుకు చెల్లించాలి గెలుపొందిన పెండరుదార్ల దరావతు పైకం పని అమలు పర్చిన వారినుండి ఆరు నెలలో గడువు పూర్తయ్యే వరకు వాపసు చేయబడదు. ఎట్టి కారణం చూపకుండా పెండరును పాక్షికంగా లేదా పూర్తిగా అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు స్పెషల్ ఆఫీసరుకు హక్కు గలదు

రేట్స్ సేల్స్‌టాక్స్‌తోసహా పేర్కొనాలి. గెలుపొందిన పెండరర్లువారికి ఎలాట్ చేయబడిన పని లేదా పనులను, పని ఉత్తర్వులను ఇచ్చిన తేదీనుండి ఒక నెలలోగా పూర్తి చేయాలి.

ఇతర వివరాలు మరియు మరమత్తు చేయవలసిన ఆటస్థలాల పేరుల షెడ్యూళ్ళు పాలాను ఎన్జామినర్ ఆఫ్ ఎకౌంట్స్, ఎం.సి హైదరాబాద్ కార్యాలయము నుండి కాపీ ఒకటికి రు 2/-లను చెల్లించి 26.9.74వ తేదీవరకు పనిచేయు ఎలోజు నెలా ఉదయం 11.00నుండి సాయంత్రం 4.00గంటల వరకు పొందవచ్చును

స్పెషల్ ఆఫీసర్ తరపున
హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్



స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్

వారు
తమ 15వ అగ్రికల్చరల్ డెవలప్‌మెంట్ బ్రాంచిని

మిర్యాలగూడాలో

(నల్గొండజిల్లా)

రేపే 20-9-1974వ తేదీ శుక్రవారం
ఉదయం 10-00 గంటలకు ప్రారంభిస్తున్నారని
తెల్పుటకు సంతోషిస్తున్నారు:

నల్గొండజిల్లా పరిషత్ చైర్మన్
శ్రీ కె. రంగారెడ్డి బి. ఏ. గారు
ఈ బ్రాంచి ప్రారంభోత్సవం చేయుటకు
దయతో అంగీకరించారు.

వ్యాపార వేళలు:
వారం రోజులు: ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 2.30 గంటలకు వరకు
శనివారాలు: ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు

తెలంగాణా ప్రాంతంలో మా ఇతర అగ్రికల్చరల్ డెవలప్‌మెంట్ బ్రాంచీలు
సూర్యాపేట పారంగల్, జిడికొండ, పెద్దపల్లి, సిరిసిల్ల
మరియు మహబూబ్‌నగర్‌లలో గలవు.

పి. ఎస్. వైద్య
మేనేజింగ్ డైరెక్టర్

(AD-Ventures)

భారత అణుసాధన పరీక్షపై వియన్నాలో పాక్ విషప్రచారం

వియన్నా, సెప్టెంబర్ 18 (రాయిటర్)

అణ్వస్త్ర వ్యాప్తి నిరోధానికి జరుగుతున్న కృషికి భారత అణుసాధన పరీక్ష గొడలి పెట్టు అని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ వార్షిక సమావేశంలో పాకిస్తాన్ ప్రతినిధి అన్నారు

పాకిస్తాన్ అణుశక్తి కమిషన్ చైర్మన్ మునీర్ ఖాన్, భారతదేశం అరిపిన యీ పరీక్ష మరికొన్ని దేశాలమధ్య అణ్వాయుధ పోటీకి పురికొల్పునని దాని వల్ల అణుయుద్ధ ప్రమాదం హెచ్చుగుందని అన్నారు. అంతర్జాతీయసాయిలో జరుగుతున్న కృషికి భారతదేశం ఈ పరీక్ష ద్వారా తీవ్ర విఘాతం కలిగించినదని పాక్ ప్రతినిధి ఆరోపించారు.

భారత అణుసాధన పరీక్షను గూర్చి ఇంతవరకు యీసమావేశంలో ప్రత్యక్షంగా ప్రస్తావించిన దేశం పాకిస్తాన్ ఒక్కటే సమావేశంలో ఇదే పదానాశకమైనప్పటికీ ఏదేశమూ దీనిని బహిరంగంగా దర్శించడం లేదని సమావేశ నిర్వాహకులకు తెలుస్తున్నది

భారతదేశం అణ్వస్త్రాలను తయారు చేయబోమని సేకరించబోమని నిబద్ధపూర్వకమైన హామీ ఇవ్వాలని పాకిస్తాన్ యీ సమావేశంలో సూచించినది.

1965లో అమెరికా గ్రహాంతర అణ్వస్త్రాలను కుదుపు కున్న అణ్వస్త్ర వ్యాప్తినిరోధక ఒప్పందంపై ఇండియా, పాకిస్తాన్‌వంటి అనేక దేశాలు సంతకాలు చేయలేదు

అదేవిధంగా పాక్షిక అణుపరీక్ష నిషేధ ఒప్పందాన్ని అంతరిక్షానికి పాకిస్తాన్ దూరి తరించలేదు.

జనరల్ హేగ్‌జోక్యం లేదని ఫోర్డ్ వివరణ

వాషింగ్టన్, సెప్టెంబర్ 19 (యు.పి.ఐ.)

ఎడిటర్ కిసింజర్‌కు క్షమాపణ ఇచ్చే విషయంలో వైట్‌హౌస్ సైనికాధికారి జనరల్ అలెగ్జాండర్ హేగ్ జూనియర్ సహకరించారని తాను పెంటాగాన్ ప్రెసిడెంట్ ఫోర్డ్‌కు సూచించినట్లు వస్తున్న వార్తలను రక్షణ శాఖ అధికారి ఒకరు సమర్థించారు

ఆరోగ్య పరిస్థితిని గురించి జనరల్ హేగ్ లేవనెత్తిన అభ్యంతరకరమైన విషయము ఏమీ లేకపోయినప్పటికీ ప్రమాణస్వీకారం చేసిన వెంటనే ఆయన స్వయంగా ఆయన స్పష్టంచేశారు

మాజీ అధ్యక్షుడు నిక్సన్ ఆరోగ్యాన్ని గురించి ఆందోళన హేగ్ ఎన్నడూ తనతో వ్యక్తపరచలేదని అధ్యక్షుడు స్పష్టంచేశారు.

హైదరాబాద్ ఇంజనీరింగ్ ఇండస్ట్రీస్‌లో లాకౌట్‌పై మేనేజ్‌మెంట్ వివరణ

ఆంధ్రభూమి ప్రతినిధి
హైదరాబాద్, సెప్టెంబర్ 18

ఈ నెల 14వ తేదీనాటి సంఘటనలకు బాధ్యులైన కార్మికులపై దృఢబద్ధంగా చర్య గైకొనేవరకు లాకౌట్ తలగించి శోమవారం హైదరాబాద్ ఇంజనీరింగ్ ఇండస్ట్రీస్‌కు చెందిన అధికారి ఒకరు స్వయంచేసారు

ఆరోజు సాయంకాలం కార్మికులు ఫ్యాక్టరీ వస్తువులను ధ్వంసం చేసారని, ఈ ఇద్దరు అధికారులపై దౌర్జన్యం జరిపారనీ ఈ ఇద్దరిలో ఒకరికి గాయాలు తగిలాయని ఫ్యాక్టరీ సీనియర్ జనరల్ మేనేజర్ చెప్పారు ఆయన అదివల కొంత మంది పత్రికలవారికి సీసుకు వెళ్లి ఆక్కడి పరిస్థితిని వివరించారు

దౌర్జన్యానికితలపడాల్సి నేరారోపణపై ముగ్గురు కార్మికులను అరెస్టుచేసినందుకు రెచ్చిపోయిన మిగతా కార్మికులు ఈచర్యకు పాల్పడారని ఆయన వివరించారు. కార్మికుల చర్యను ఖండించుకొని ఫ్యాక్టరీలో లాకౌట్ పకటించారు.

భద్రతాచట్టంక్రింద దొంగరవాణాదార్ల అరెస్టుకై ఆర్డినెన్సు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18 (పి.టి.ఐ.)

అంతరంగిక భద్రతాచట్టంక్రింద దొంగరవాణాదారును నిర్బంధించడానికి వీలుకల్పిస్తూ రాష్ట్రపతి నిన్న ఒకఆర్డినెన్సు జారీచేసారు

అంతరంగిక భద్రతాచట్టంలో ఈ మేరకు ఆర్డినెన్సుద్వారా సవరణలేసారు విదేశీయులతోసహా అకిమ రాణాదారులైన ఎవరినైనా విచారణలేకుండా నిర్బంధంలో ఉంచడానికి ఈ సవరణవల్ల అధికారం లభిస్తుంది

Printed by K. K. Pattabhiram B.A. (in) the Proprietors of The Deccan Chronicle Press 14, Saroffi Dev Road Secunderabad Managing Editor and Publisher K. R. Nandi (2008) L.M.L.R Editor Gora Sastry

మధ్యతరగతి రైతులపాలిటి కల్పతరువు, పశువులపాలిటి పెన్నిధి

మిట్సుబిషి పవర్ టిల్లర్, (మిని ట్రాక్టర్)

ఆపానుబారి సహకారము మరియు పర్యవేక్షణలో ఎ.యస్.టి. టిల్లర్స్ ట్రాక్టర్స్ లిమిటెడ్ వారిచే పరిపక్వముగా తయారు చేయబడినది.

కేంద్ర పశుసంవర్ధక శాఖ మరియు పరిశోధన కేంద్రము బుడిని (హర్యానాలో) విజయవంతము సాధించినది

జాతీయ బ్యాంకులు, సహకార భూమి అభివృద్ధి బ్యాంకులు రుణ సహాయమునకు అమోదించబడినది

భూమి పాకట్టు లేకుండా బ్యాంకు వారు రైతులకు తమ నిర్ణయముపై రుణములు యిచ్చుటకు రిజర్వుబ్యాంకు వారి నుండి ఉత్తరువులు పొందినవిది.

ఒక మిట్సు టిల్లర్ టిల్లరు దినమునకు 6 ఇతర ఎడ్లతో పని చేయును దీనికి అయ్యే ఖర్చు ఒక ఇత ఎడుల పోషణకు అగు ఖర్చులో సగమున కంటే మించదు.

శ్రమకాలి దున్నుట, మట్టిదుమములను సాగుచేయుట, బురద పొలము దమ్మచేయుట, నాగలితో దున్నుట, ఒకదున్ను బరువు లాగుట, మందులు పెరుగుల పై చల్లుట వంపుతో నీరు తోడుట, కలుపుతీయుట, లోదెలు చేయుట మొదలగు పనులు చేయును

వెల స్వల్పము, ఫలమధికము

ఇతరవివరములకు మరియు మీఆర్డర్ వెంటనే రిజిస్టరుచేయుటకు మాతో సంప్రదించండి

పదీప్ ఇంజనీరింగ్ & అగ్రికల్చరల్ కార్పొరేషన్
పాండురువాడి, సెక్రటేరియట్ రోడ్, హైదరాబాదు-500022

(B.A.P.)

బ్యాటరీని పొదుపుచేయగల

క్రొత్త ఫిలెట్టినా

ట్రాన్సిస్టర్

ప్రపంచపు స్టేషన్లన్నిటినీ- బిగ్గరగా మరియు స్ఫుటంగా

బ్యాటరీ శక్తియొక్క అంతిమ కణము వరకు మీకు వినిపిస్తుంది!

ఎలాగో తెలుసా!

ఇంకారెండు ఎక్కువ దీర్ఘ శక్తిని పిలిప్స్ ట్రాన్సిస్టర్లలో వాడబడుతున్న రెండు పాంటిక్ రకిడాలు ఇందులో పొందుపరచ బడినాయి!

(1) ప్రత్యేకముగా అభివృద్ధిపరచబడిన స్టాటిబైడ్ సర్కిట్ మరియు (2) విశిష్టమైన హై "అవుట్‌పుట్" స్పీకర్. ఇవి మీ బ్యాటరీ నుండి చిన్న చిన్న శక్తి కణమువరకు శక్తినిగ్రహించ కల్గుతాయి. అందువల్ల బ్యాటరీలు పాతబడి మిగతా వెల్లు సరిగా వినబడని పరిస్థితిలో, క్రొత్త ఫిలెట్టినా ప్రపంచపు స్టేషన్లన్నిటినీ బిగ్గరగా మరియు స్ఫుటంగా మీకందిస్తూనే ఉంటుంది. అంటే మీరు ఇంకా ఎక్కువ గంటలు వెల్లను వినగలుతారన్న మాట. ఎంతో పొదుపు కూడా. సంవత్సరాల తరబడి.

ఈ వెల్ల మలభాగాన లభించే మామూలు గుండ్రని వెల్లపై పనిచేస్తుంది కూడా. వీటిలో ఎక్కువ శక్తి ఉంటుంది, అందువేత చాలా కాలం పనిచేస్తాయి.

ప్రపంచ స్టేషన్లన్నిటినీ వినండి

మీరు ప్రపంచములోని అన్ని స్టేషన్లను వినవచ్చును. బిగ్గరగా మరియు స్ఫుటంగా ఎటువంటి గడబిడ లేకుండా. ఎందువల్లనంటే, షార్ట్ వేవ్ మరియు మీడియమ్ వేవ్ బ్యాండ్లకోసం అత్యంత సూక్ష్మ గ్రాహ్యత కల్గిన రెండు విడివిడి ఏరియల్స్ ఇందులో అంతర్నిర్మితమై ఉన్నాయి. సులభంగా ట్యూనింగ్ చేసుకునేందుకు, ఇవే దరగం ఏ ఇతర వెల్లలో ఉండేదానికన్నా దాదాపు రెండురెట్లు పొడవైన డయల్ దీనిలో ఏర్పాటు చేయబడింది. స్టేషన్లు గుమిగూడలవంటూ ఉండనే ఉండదు!

సుందరమైనది మరియు దృఢమైనది

అందమైన దీని క్యాబినెట్ హై-ఇంపాక్ట్ పాలిస్టిరీన్‌తో చేయబడింది. లోపలి అస్సెంబ్లీ అధిక రక్షణకోసం ఒక ప్రేమపై ఆధారపడింది. స్థిరమైన హ్యాండిల్ అంకా ఎక్కువగా ఉపయోగపడేవిధముగా చేయబడింది. పిలిప్స్ శక్తితో ఇవన్నీ మరెవ్వరు మీకివ్వగలుతారు. నేడే వినండి. పిలిప్స్ వారి ఆన్ చేసినప్పుడల్లా మీరు దానిని కల్గివుండుట ఎంతో ఎంతోషిస్తారు.

కొత్త ఫిలెట్టినా
కుటుంబానికి అనువైన ట్రాన్సిస్టర్

మీకు సర్వశ్రేష్ఠమైన దానిని అందించుటయే మా ఆశయం

ఫిలిప్స్